March - 2024

ఈనాడు
epaper.eenadu.net

లభిస్తుంది.

రేణిగుంట, న్యూస్‌టుడే: వ్యవసాయంలో రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీనివాసులు.

ప్రశ్న: పొద్దు తిరుగుడు పంటలో పొగాకు లద్దెపురుగు నివారణ గురించి తెలియజేయండి?

- నారాయణ, రైతు, నగరి మండలం

జవాబు: తొలిదశలో లద్దెపురుగు గుంపులుగా చేరి ఆకులపై పత్ర హరితాన్ని తిని జల్లెడగా మారుస్తాయి. నివారణకు ఎకరాకు స్పైనోసాడ్ 60 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 200 మి.లీ. లేదా ఫ్లూబెండియమైడ్ 40 మి.లీ మందును 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు పెద్దదైతే విషపు ఎరలను తయారు చేసుకుని సాయంత్రం సమయంలో మొక్కల మొదళ్ల దగ్గర వేసుకోవాలి. 10 కిలోల తవుడు, కిలో బెల్లం, ఒక లీటర్ మోనో క్రోటోఫాస్ మందును తగు నీటితో కలిపి విషపు ఎరలను తయారు చేసుకోవాలి.

Date : 05/03/2024 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 02

ఆంధ్రప్రభ

రాస్ కేవీకేలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం

రైతు ఉత్పత్తిదారు సంఘాలపై అవగాహన కల్పించండి

కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

రేణిగుంట, మార్చి 7 (ప్రభ న్యూస్): రేణిగుంట మండలంలోని చైతన్యపురం వద్ద గల కృషి విజ్ఞాన కేంద్రం నందు శాస్త్రీయ సలహా మండలి సమావేశంను రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాస్ కెవికెలో జరిగిన నిర్వహించిన శాస్త్రీయ సలహా మండలి సమావేశానికి తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డా.సి.రమణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం ఫార్మ్, గుంటూరు డా.బి.ముకుందరావు, డా.ఆర్.నాగరాజు, ప్రధాన శాస్త్రవేత్త హెడ్, చీనీ, నిమ్మ పరిశోధనా స్థానం పాల్గొన్నారు. కె.వి.కె శాస్త్రవేత్తలు 2023-24 సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి 2024-25 సంవత్సరానికి చేయబోయే కార్యక్రమ ప్రణాళిక ఏర్పాటు కోసం ఈ కార్యక్రమం జరిగినట్లు కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.ఎస్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా అధికారులు రైతులు కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించిన తరువాత సహ పరిశోధనా సంచాలకులు డా.సి. రమణ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు జిల్లా రైతుల సమస్యలను, అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త లు డా. సి.రమణ, డా.ఆర్. నాగరాజు,డా.బి. ముకుందారావు, శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విద్యాలయం ప్రొఫెసర్లు, నాబార్డు అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, ఆకాశవాణి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు దత్తత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

08/03/2024 | Chittoor | Page : 17
Source : http://epaper.prabhanews.com/

సాక్షి

సేంద్రియ సాగుతో ఆరోగ్యకర దిగుబడులు

రేణిగుంట: సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన దిగుబడులను అందించవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిర్వాహకురాలు నీలిమ అన్నారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు రెండురోజుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, విధానాలు, అందులో వినియోగించే వివిధ రకాల కషాయాల తయారీ, వాడకంపై ఆమె అవగాహన కల్పించారు. ఆమె మట్లాడుతూ రైతులు పంటలకు విచ్చలవిడిగా రసాయన మందులను వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు కలుషితమవుతున్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయంతో సాగుబడి ఖర్చు తగ్గి, నాణ్యమైన దిగుబడులను సాధించవచ్చని వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు పద్మజ, దివ్య, రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న నీలిమ

రాస్ విజ్ఞాన కేంద్రంలో రైతులకు శిక్షణ

రేణిగుంట - ఆంధ్రనాడు, మార్చి 20: రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల పాటు రైతు శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, విధానాలు, అందులో వాడే వివిధ రకాల కాషాయాలు తయారీ మరియు వాడకం గురించి అవగాహన కల్పించారు. నీలిమ, జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షణా నిర్వాహకురాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ రైతులు వివిధ పంటలలో విచ్చలవిడిగా వాడే రసాయనిక ఎరువులు, పురుగు మందులను తగ్గించి, వీలైనంత వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించటం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రకృతి వ్యవసాయం పట్ల చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయ రైతులు తమ పంట ఉత్పత్తులకు సేంద్రీయ పంట ఉత్పత్తి ధృవీకరణ పత్రం తీసుకోవాలని సూచించి అది పొందే పద్ధతిని వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు శ్రీమతి పద్మజ, డా.దివ్య, రాము కుమార్‌లు రైతులతో ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన నేల ఆరోగ్య పరిరక్షణ పద్ధతులు, పురుగులు, తెగుళ్ల యజమాన్యం, జీవనియంత్రణ పద్ధతులు, వివిధ కషాయాలు తయారీ విధానాలను విపులంగా వివరించి, జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాల తయారీని ప్రదర్శన ద్వారా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి నీలిమ, జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షణా నిర్వాహకురాలు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తర డాక్టర్ శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, డా.దివ్య, రాము కుమార్, కెవిబి పురం, చిన్నగొట్టిగల్లు, తిరుపతి రూరల్, రేణిగుంట మండలాలకు చెందిన 120 మంది రైతులు పాల్గొన్నారు.

వార్త

పుట్ట గొడుగుల పెంపకంపై ముగిసిన శిక్షణ

రేణిగుంట, మార్చి 21 ప్రభాతవార్త:

రేణిగుంట మండలం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో న్యూఢిల్లీ భారత వ్యవసాయ నైపుణ్య మండలి సహకారంతో నిర్వహించిన పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతి, యువకులకు పుట్టగొడుగుల పెంపకంపై అనేక మెలకువలతో పాటు శిక్షణ ఇచ్చారు. పుట్టగొడుగుల పెంపకం లాభసాటి వ్యవసాయంగా అభివర్ణించారు. మార్కెట్‌లో పుట్టగొడుగులకు విపరీతమైన డిమాండ్ ఉందని అందుకు తగ్గట్టు అందుబాటులో ఉన్న వ్యవసాయ భూములను అనువుగా మలుచుకుని పుట్టగొడుగులను పండించాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ శ్రీనివాసులు, యువ రైతులను కోరారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు శ్రీలత, రాముకుమార్, సుమారు 40 మంది యువ రైతులు పాల్గొన్నారు.

వార్త

రైతులు పెరటి తోటలపై అవగాహన కలిగి ఉండాలి

రేణిగుంట, మార్చి 23 ప్రభాతవార్త:

ముఖ్యంగా రైతులు పెరటి తోటల పెంపకంపై అవగాహన పెంచుకోవాలని రాస్‌కృషి విజ్ఞాన కేంద్రం హెడ్, సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురం కృషి విజ్ఞాన కేంద్రంలో 40 మంది షెడ్యూల్ కులాల రైతులకు పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. పెరటి తోటల పెంపకంపై అవగాహనకల్పిస్తూ పోషకాహార విత్తనాలు, మొబైల్ వర్మికం పోస్టు బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాము కుమార్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

సంపంగిపై రైతులకు శిక్షణ

విత్తనాలు, బయో ఉత్పత్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

రేణిగుంట, న్యూస్ టుడే: సంపంగిలో సమగ్ర పంట యాజమాన్యంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తిరుపతి చీని, నిమ్మ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక రాస్ కేవీకేలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపంగిలో నులిపురుగులు ఆశించడంతో సుమారు 70-80 శాతం పంట నష్టం జరుగుతుందని తెలిపారు. వీటి నివారణకు పంట వేయడానికి ముందుగా పెసిలోమైసిన్ మందుతో విత్తన శుద్ధి చేయాలని, ఎకరాకు 2 కిలోల చొప్పున ట్రైకోడెర్మా, సుడోమోనాస్, పెసిలోమైసిన్లను 100కిలోల వేపపిండితోకలిపి వేయాలని సూచించారు. అనంతరం రైతులకు విత్తనాలు, బయో ఉత్పత్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాస్ కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, రాముకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంపంగిలో సమగ్ర సస్యరక్షణ ముఖ్యం

సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

రేణిగుంట, మార్చి 22: సంపంగి సాగులో సమగ్ర సస్య రక్షణ ముఖ్యమని శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. రాస్ కృషి విజ్ఞానకేంద్రంలో శుక్రవారం రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంపంగిలో నులిపురుగులు ఆశించడం వలన 70-80శాతం పంట నష్టం జరుగుతుందని తెలిపారు. నులిపురుగుల నివారణకు పంట వేయడానికి ముందుగా పెసిలో మైసిన్ మందుతో విత్తన శుద్ధిచేయాలని ఎకరాకు రెండు కిలోల చొప్పున ట్రైకోడెర్మా, సూడో మోనస్, పెసి మైసీన్లను 100 కిలోల వేపపిండిలో కలిపి వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సుధాకర్, రామ్‌కుమార్, రాము పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల రైతు శిక్షణా కార్యక్రమం

రేణిగుంట, స్వర్ణసాగరం, మార్చి 26 : రాస్-కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడీ వారు ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల పాటు రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, విధానాలు, అందులో వాడే వివిధ రకాల జీవ సంబంధిత ఉత్పత్తులు, కషాయాల తయారీ మరియు వాడకం గురించి అవగాహన కల్పించినట్లు ఆ కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా డా. ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు వివిధ పంటలలో విచ్చలవిడిగా వాడే రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులను తగ్గించి, వీలైనంత వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించటం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వారు ప్రకృతి వ్యవసాయం పట్ల చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయ రైతులు తమ పంట ఉత్పత్తులకు సేంద్రీయ పంట ఉత్పత్తి ధృవీకరణ పత్రం తీసుకోవాలని సూచించి అది పొందే పద్ధతిని వివరించారు. షణ్ముగం, డి.పి.ఎం, ఆంధ్రప్రదేశ్ సామాజిక ప్రకృతి వ్యవసాయ పథకం, తిరుపతి జిల్లా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో మంచి దిగుబడులు సాదించటానికి పాటించవలసిన ముఖ్య సూత్రాలు గురించి వివరించి, రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను అలవరచుకోవాలని అప్పుడే మనం ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవటంతోపాటు మన భవిష్య తరాలకు సారవంతమైన నేలలు అందించటం సాధ్యం అని తెలిపారు. కెవికె శాస్త్రవేత్త సుధాకర్ ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన నేల ఆరోగ్య పరిరక్షణ పద్ధతులు, పురుగులు, తెగుళ్ల యజమాన్యం, జీవనియంత్రణ పద్ధతులు, వివిధ కషాయాలు తయారీ విధానాలను విపులంగా వివరించి, జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాల తయారీని రైతులకు తెలియచేసి, కే.వి.కే పంట క్షేత్రంలోని ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న కూరగాయల ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, డి.పి.ఎం షణ్ముగం, డిప్యూటీ సంచాలకులు, శాస్త్రవేత్త సుధాకర్ మరియు నింద్ర, వెదురుకుప్పం, రేణిగుంట మండలాల నుండి 60 మంది రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

రేణిగుంట - ఆంధ్రనాడు, మార్చి 26: రేణిగుంట మండలం అంజనేయపురం సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో, ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజులు రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాస్ - కృషివిజ్ఞాన కేంద్రం, కరకంబాడీ వారు ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల పాటు రైతు శిక్షణా కార్యక్రమాన్నినిర్వహించి రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, విధానాలు, అందులో వాడే వివిధ రకాల జీవ సంబంధిత ఉత్పత్తులు, కషాయాల తయారీ మరియు వాడకం గురించి అవగాహన కల్పించినట్లు ఆ కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వివిధ పంటలలో విచ్చలవిడిగా వాడే రసాయనిక ఎరువులు, పురుగు మందులను తగ్గించి, వీలైనంత వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించటం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వారు ప్రకృతి వ్యవసాయం పట్ల చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, ప్రకృతి వ్యవసాయ రైతులు తమ పంట ఉత్పత్తులకు సేంద్రీయ పంట ఉత్పత్తి ధృవీకరణ పత్రం తీసుకోవాలని సూచించి అదిపొందే పద్ధతిని వివరించారు. షణ్ముగం, డి.పి.ఎం, ఆంధ్రప్రదేశ్ సామాజిక ప్రకృతి వ్యవసాయ పథకం, తిరుపతి జిల్లా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో మంచి దిగుబడులు సాదించటానికి పాటించవలసిన ముఖ్య సూత్రాలు గురించి వివరించి, రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను ...లని అప్పుడే మనం ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవటంతో పాటు మన భవిష్య తరాలకు సారవంత... అందించటం సాధ్యం అని తెలిపారు. కెవికె శాస్త్రవేత్త ... మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన నేల ఆరోగ్య పరిరక్షణ పద్ధతులు, పురుగులు, తెగుళ్ల యజమాన్యం, జీవనియంత్రణ పద్ధతులు, వివిధ కషాయాలు తయారీ విధానాలను విపులంగా వివరించి, జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాల తయారీని రైతులకు తెలియచేసి, కే.వి.కే పంట క్షేత్రంలోని ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న కూరగాయల ప్రదర్శనా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే హెడ్ డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, డి.పి.ఎం షణ్ముగం, డిప్యూటీ సంచాలకులు, శాస్త్రవేత్త సుధాకర్, నింద్ర, వెదురుకుప్పం, రేణిగుంట మండలాల నుండి 60 మంది రైతులు పాల్గొన్నారు.

5

epaper.eenadu.net

ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభాలు

మాట్లాడుతున్న ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు

రేణిగుంట : వివిధ పంటలలో విచ్చలవిడిగా వాడే రసాయన ఎరువులు, పురుగు మందులను తగ్గించి వీలైనంత వరకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల పాటు రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, జీవ సమాంతర ఉత్పత్తుల తయారీ వాడకం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర సామాజిక ప్రకృతి వ్యవసాయ పథకం డీపీఎం షణ్ముగం, శాస్త్రవేత్తలు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

epaper.eenadu.net

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్ టుడే: వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సమాధానం చెప్పిన రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. శ్రీనివాసులు

ప్రశ్న: వేసవిలో సాగు చేయదలచిన పప్పు ధాన్యపు పంటలు తెలియజేయండి?

- కుమార్, రైతు, కేవీబీ పురం మండలం

జవాబు: తక్కువ కాల పరిమితి కలిగిన మినుము, పెసర లాంటి పంటలను సాగు చేసుకోవచ్చు. పెసర అయితే ఎకరాకు 10-12 కిలోలు, మినుము 10-18 కిలోల విత్తనం వాడాలి. విత్తన శుద్ధికి కిలో విత్తనానికి 5.0 మిల్లీ ఇమిడా క్లోప్రిడ్ లేదా 5.0 థయో మిథాకసాం విత్తన శుద్ధి చేసినట్లయితే 15-20 రోజుల వరకు తెగుళ్ళు, రసం పీల్చు పురుగులు నుంచి రక్షించవచ్చు. ఎల్‌జీజీ 607, డబ్ల్యూజీజీ 42 లాంటి పెసర రకాలు 60-70 రోజుల్లో పల్లాకు తెగులును తట్టుకుని ఎకరాకు 6-7 క్వింటాళ్ల దిగుబడినిస్తాయి. టీబీజీ 104, జీబీజీ-1, ఎల్‌బీజీ-884 లాంటి మినుము రకాల 75-80 రోజులలో 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడినిస్తాయి.

Date : 26/03/2024

EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 02